**PSC & KVSC GOVERNMENT COLLEGE, NANDYAL**

**Bommalasatram, Nandyal.518502(Affiliated by NAAC with B Grade)**

**************************************************************************

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

# (21-02-2020)

## *కార్యక్రమ సరణి*

1. ప్రార్థనా గీతం : శ్రీ. టి. పున్నారావు
2. ముఖ్య అతిథి పరిచయం : డా. డి. మల్లయ్య
3. అధ్యక్షోపన్యాసం : డా. యం. ఇందిరాశాంతి
4. అధ్యాపకుల ప్రసంగాలు :
5. విద్యార్థుల ఉపన్యాసాలు :
6. ముఖ్య అతిథి ప్రసంగం : డా. దీవి హయగ్రీవాచార్యులు
7. ముఖ్య అతిథి సన్మానం : ప్రిన్సిపాల్
8. వందన సమర్పణ : కె. శివన్న II BA

"మన జాతి క్షేమం, మన భాషా క్షేమంలో ఉంది. మన భాషా క్షేమం, మన చేతిలోనే ఉంది"

**PSC & KVSC GOVERNMENT COLLEGE, NANDYAL**

**Bommalasatram, Nandyal.518502(Affiliated by NAAC with B Grade)**

*******************************************************************************************

# అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం ప్రాధాన్యత

**తెలుఁగ దేల నన్న దేశంబు దెలుఁగేను**

**తెలుఁగు వల్లభుండఁ దెలుఁ గొకండ**

**యెల్ల నృపులగొలువ నెరుఁగ వే బాసాడి**

**దేశభాషలందుఁ తెలుఁగు లెస్స ”**

**—శ్రీకృష్ణదేవరాయలు**

తల్లినొడికంటే పరమామృతంబు కలదే\"అని మహాకవి రాయప్రోలు వారన్నారు. అలాగే మహాత్మా గాంధీజీ \"మాతృ భాషా తృణీకారం అంటే మాతృదేవి తిరస్కారంతో సమానం\"అని మహాత్మా గాంధీజీ అన్నారు. దీన్నిబట్టి మాతృభాషకు ఉన్న ప్రాధాన్యం అర్థం అవుతోంది. మాతృమూర్తి పై ,మాతృభూమిపై , మనసున్న ప్రతి మనిషికీ అవ్యాజమైన ప్రేమ, గౌరవం ఉంటుంది అందుకే \" మాతృ దేవోభవః\" అని జన్మనిచ్చిన తల్లికి మన తొలి వందనం సమర్పించుకుంటాం. తల్లి ఒడి తొలి బడి. మనిషి జీవితంలో మొదట నేర్చుకున్న భాష మాతృభాష. జననీ జన్మభూమిస్య స్వర్గాదపీ గరీయసీ అన్నారంటే తల్లి, మాతృభూమి స్వర్గం కంటే మిన్న అని మనకు తేట తెల్లమవుతోంది. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వచ్చే భాష మాతృభాష. శిశువు తొలిసారిగా తానొక భాషను నేర్చుకుంటున్నామనే జ్ఞానం కూడా

లేనప్పుడు, తనలో ఉన్న అనుకరించడం అనే సహజ ప్రవృత్తి తో తన పరిసరాలలోని వారి భాషని అనుకరిస్తూ, జీవితంలో తొలిసారిగా నేర్చుకునే భాష \"మాతృభాష\". శిశువు సౌందర్య దృష్టిని ,తన లోని భావాలను,తన ఆనందానుభూతిని వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష అని గాంధీజీ అభిప్రాయ పడ్డారు.
\"దేశ భాష లందు లెస్స తెలుగు భాష అని చక్రవర్తి, సాహితీ సార్వభౌములు శ్రీ కృష్ణదేవరాయలు ఆముక్తమాల్యద గ్రంథంలో తన ఇష్ట దైవమైన శ్రీ కాకుళాంధ్ర మహా విష్ణువుతో ఎంతో అందంగా చెప్పించారు. ఏ భాషను శిశువు అసంకల్పితంగా మాట్లాడుతాడో ,ఏ భాష ఇతర భాషల అభ్యసనంపై ప్రభావం చూపుతుందో ఆ భాషనే మాతృభాష అంటారు. దీని ప్రాముఖ్యతని గుర్తించి  మాతృభాషా దినోత్సవం ఫిబ్రవరి 21 న జరుపుకుంటున్నాం. ఇది యునెస్కో సంస్థచే ప్రకటించబడింది.
దీనికి కారణం  మాతృభాష కోసం నలుగురు బెంగాలీ యువకులు ప్రాణాలర్పించిన ఫిబ్రవరి 21 వ తేదీని ఐక్యరాజ్యసమితి 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం'గా ప్రకటించింది.  సాహిత్య వారసత్వ సంపదకు జాతి మనుగడకు మాతృభాష ఎంతో దోహదం చేస్తుంది. అటువంటి మాతృభాషను అపురూపంగా చూసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. సామాన్య ప్రజలు కూడా మాతృభాష లోనే భావ వ్యక్తీకరణ ద్వారానే ఒకరికొకరు దగ్గరవుతారనేది సత్యం .

రవీంద్ర నాథ్ ఠాగోర్ ఏమంటారంటే \"మాతృభాష అనేది అమ్మ పాలంత మధురమైనది ,పవిత్రమైనది. కాబట్టి ప్రతీ మనిషి తన మాతృభాషను నేర్చుకోవాలి. " / అంటారు. మాతృభాష అంటే మనం అప్రయత్నంగా పెద్దల ద్వారా, మన చుట్టూ ఉండే సమాజం ద్వారా నేర్చుకొనేది. ప్రపంచంలో అనాదిగా ఇటువంటి భాషలు కొన్ని వేల సంఖ్యలో ఉన్నాయి. అందులో కొన్నింటికి లిపి ఉంది. కొన్నింటికి లిపిలేదు. నేటి ప్రపంచంలో దేశాల మధ్య, దేశ ప్రజల మధ్య సంబంధాలు ఎంతగానో పెరిగాయి. అనేక రకాలైన పనుల కోసం ఒక దేశం నుండి మరొక దేశానికి వెళ్లడం సర్వ సాధారణమైపోయింది. అందు వలన ఇంగ్లీషు అంతర్జాతీయ భాషగా ఆమోదం పొందినది. అయితే ఈ ఇంగ్లీషు భాష నేర్వటం అన్నది అవశరమూ, విజ్ఞాన సముపార్జన

ధ్యేయం కావాలే కానీ మోజు కారాదు. ఈ మోజులో పడి మాతృభాష నిర్లక్ష్యం చేయకూడదు.

ఎగతాళి చేయకూడదు. కాబట్టి సుసంపన్నమైన మన భాషా సాహిత్య సౌందర్యాన్ని అవగాహన చేసుకోవడం,మన భాషను,సంస్కృతినీ కాపాడుకోవడం ,భావి తరాలవారికి దీనిని అందించడం ఆ భాషా సౌందర్యసంపదను కాపాడటం అందరి కర్తవ్యం.

\"ప్రపంచంలో అన్ని భాషలూ గొప్పవే కానీ అన్నింటికంటే మాతృభాష గొప్పది. దానిని నీవు గౌరవించు\"

మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో.. మాతృభాష కూడాఅంతే. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వస్తుంది.  అమ్మ మాటేమాతృభాష. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలి. మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలి. మాతృభాషను పరిరక్షించుకోవాలి. ఈ కర్తవ్యాన్ని గుర్తుచేసేందుకే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తున్నారు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఫిబ్రవరి 21వ తేదీన నిర్వహించాలని యునెస్కో 30వ సాధారణ మహాసభ (1999 నవంబరు 17న) ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది. బహుభాషల విధానాన్ని ప్రోత్సహించాలని, అది విశాల దృష్టిని,

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తుందని యునెస్కో ప్రకటించింది. అయితే మాతృభాషను కాపాడుకుంటూనే దాని ద్వారానే తక్కిన భాషల్ని నేర్చుకోవడం, అనంత విజ్ఞానాన్ని పొందడం సరైన మార్గం అని యునెస్కో వెల్లడించింది.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏటా ఒక థీమ్‌ను కూడా యునెస్కో ప్రకటిస్తోంది .'అభివృద్ధి, శాంతిభద్రతలు, సయోధ్యకు దేశీయ భాషలు దోహదపడతాయి' అనేది ఈ ఏడాది థీమ్. పారిస్‌లో ఉన్న యునెస్కో కేంద్ర కార్యాలయంలో ఫిబ్రవరి 21న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారుఏడు . సెమినార్లు, ఒక వర్క్‌షాప్ జరగనున్నాయి .'భాషల లెక్కింపు'పై ఒక డిబేట్ కూడా జరగనుందిమొత్తంగా చూసుకుంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భాషలను . సంరక్షించడం, ఇతర భాషలను నేర్చుకోవడానికి మాతృభాషనే ఉపయోగించుకోవడమే ప్రధాన అంశంగా యునెస్కో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.

**తెలుగు భాషను కాపాడుకోవడం మనందరి కర్తవ్యం**

'దేశ భాషలందు తెలుగు లెస్స' అని అన్నారు శ్రీకృష్ణదేవరాయలుతెలుగు . భాషలోని మాధుర్యం, గొప్పతనం ఇక ఏ భాషలోనూ లేదని చాలా మంది కవులు చెప్పారునేటి ప్రపంచంలో దేశాల మధ్య ., దేశ ప్రజల మధ్య సంబంధాలు ఎంతగానో పెరిగాయిఅనేక రకాలైన పనుల కోసం ఒక దేశం నుండి మరొక దేశానికి వెళ్లడం . అందు వల్ల ఇంగ్లిష్ అంతర్జాతీయ భాషగా ఆమోదం .సర్వ సాధారణమైపోయింది .పొందింది

అయితే ఈ ఇంగ్లిష్ భాష నేర్వటం అన్నది అవశరమూ, విజ్ఞాన సముపార్జన ధ్యేయం కావాలే కానీ మోజు కాకూడదుఈ మోజులో పడి మన మాతృభాషను . కాబట్టి సుసంపన్నమైన మన .ఎగతాళి చేయకూడదు .నిర్లక్ష్యం చేయకూడదు

భాషా సాహిత్య సౌందర్యాన్ని అవగాహన చేసుకోవడం, మన భాషను, సంస్కృతినీ కాపాడుకోవడం, భావి తరాలవారికి దీన్ని అందించడం ఆ భాషా సౌందర్యసంపదను కాపాడటం అందరి కర్తవ్యం.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల లాంగ్వేజ్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇందిరాశాంతి గారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. హయగ్రీవాచార్యులు తెలుగు భాషా వైశిష్ట్యాన్ని పాటలు, పద్యాల ద్వారా వివరించారు. గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన విశేష కృషిని వివరిస్తూ అలాంటి మహనీయులు మనకందించిన  తెలుగు భాషను  పరిరక్షించుకోవడం మన  అందరి బాధ్యత అని తెలియజేశారు. డా. యం. ఇందిరాశాంతి గారు మాట్లాడుతూ మాతృభాషలో విద్యాభ్యాసం విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. తెలుగు విభాగం అధ్యక్షులు డా. డి. మల్లయ్య మాట్లాడుతూ పోటీపరీక్షలలో తెలుగు భాషా సాహిత్యాలకు తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు. అనంతరం కవితా పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అధ్యాపకులు టి. పున్నారావు, కృష్ణమూర్తి రాజు, చలమయ్య  యం.డి. ఫైజుల్లా, ఖాజా హుస్సేన్, శంముఖలింగం, రామకృష్ణారెడ్డి  రజిని  తదితరులు పాల్గొన్నారు.




అధ్యక్షోపన్యాసం చేస్తున్న కళాశాల అధ్యక్షులు డా. యం. ఇందిరాశాంతి గారు




అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవాన్ని గురించి మాట్లాడుతున్నా డా. డి. మల్లయ్య గారు.



**శ్రీ. టి. పున్నారావు గారి ప్రార్థనాగీతం**




**వేదికపై ఆసీనులైన అతిథులు.**




**ముఖ్య అతిథికి సన్మానం.**



**కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు.**


नमस्कार